# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2021 - 22

## సాంఘికశాస్త్రం - పేపర్ - 2

(తెలుగు మాధ్యమం)

### పార్టు - ఎ & బి

తరగతి : 9 ] (గరిష్ఠమార్కులు : 40) [సమయం : 2.45 ని॥లు

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నాపత్రంలో నాలుగు విభాగాలు మరియు 33 ప్రశ్నలు ఉంటాయి.
2. అన్ని ప్రశ్నలకు సమాధానాలు ప్రత్యేక బుక్‌లెట్‌లో మాత్రమే రాయాలి.
3. విభాగము – III నందు అంతర్గత ఎంపిక ఉంటుంది.
4. సమాధానాలు స్పష్టంగా వ్రాయవలెను.
5. సమాధాన పత్రానికి పార్టు - బిని జతచేసి ఇవ్వవలసి ఉంటుంది.

మార్కులు : 30 ] **పార్టు - ఎ** [ సమయం : 2 గం॥

## SECTION - I

గమనిక: 1. అన్ని ప్రశ్నలకు సమాధానం రాయవలసి ఉంటుంది.
2. ప్రతి ప్రశ్నకు 1 మార్కు. 4 x 1 = 4

1. యూరోపియన్ చరిత్రలో మధ్యయుగ కాలం ఏది?
2. ఫ్రెంచ్ విప్లవంలో ఏయే విభాగాలు ముఖ్యమైన పాత్ర పోషించాయి?
3. ప్రసిద్ధ పెయింటింగ్ మోనాలిసా చిత్రం ఏ సిద్ధాంతాన్ని ప్రతిబింబిస్తుంది?
4. సార్వత్రిక ఓటు హక్కు అంటే ఏమిటి?

## SECTION - II

గమనిక: 1. అన్ని ప్రశ్నలకు సమాధానం రాయవలసి ఉంటుంది.
2. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు. 5 x 2 = 10

5. 14 మరియు 15వ శతాబ్దంలలో గ్రీకు మరియు రోమన్ సంస్కృతిలో ఏ అంశాలు పునశ్చరణ చేయబడ్డాయి?
6. పట్టిక సహాయంతో క్రింది ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి.

| కొన్ని ముఖ్యమైన తేదీలు | |
|---|---|
| 1797 | - ఇటలీపై నెపోలియన్ దాడి నెపోలియన్ యుద్ధాలు ప్రారంభం |
| 1814-1815 | - నెపోలియన్ పరాజయం, వియన్నా శాంతి ఒప్పందం |
| 1821 | - గ్రీకుల స్వతంత్ర పోరాటం ఆరంభం |
| 1848 | - యూరప్‌లో విప్లవాలు, ఆర్థిక సమస్యలకి వ్యతిరేకంగా చేతి వృత్తి కళాకారులు, పారిశ్రామిక కార్మికులు, రైతాంగ తిరుగుబాటు, రాజ్యాంగాన్ని ప్రాతినిధ్య ప్రభుత్వాన్ని మధ్యతరగతి కోరసాగింది.ఇటాలియన్లు,జర్మన్లు, మగ్యార్లు, పోలిష్ ప్రజలు, చెక్ ప్రజలు వంటి వాళ్లు దేశీయ రాజ్యాలు కోరసాగారు. |
| 1859-1870 | - ఇటలీ ఏకీకరణ |
| 1866-1871 | - జర్మనీ ఏకీకరణ |
| 1905 | - హబ్స్‌బర్గ్, ఒట్టోమన్ సామ్రాజ్యాలలో స్లావ్ జాతీయతావాదం బలం పుంజుకుంది |

[ Turn Over

ఎ) మధ్యతరగతి వర్గము డిమాండ్‌లు ఏమిటి?

బి) వియన్నా శాంతి సమావేశం ఏ సంవత్సరంలో జరిగింది?

సి) నెపోలియన్ ఏ దేశానికి చెందినవాడు?

డి) యూరోపియన్ చరిత్రలో 1905 సంవత్సరంలో జరిగిన సంఘటనలు ఏమిటి?

7. ఫ్రెంచ్ విప్లవానికి సంబంధించిన మూలాలునుండి ఈ రోజు మనం అనుభవిస్తున్న ప్రజాస్వామ్య హక్కుల జాబితాను రూపొందించండి?

8. క్రింది ఇచ్చిన యూరోపియన్ మ్యాప్‌లో ఇంగ్లండ్, ఫ్రాన్స్, స్పెయిన్, ఆస్ట్రియా దేశాలను సర్కిల్ చేయండి.




9. యూరోప్ లో నూతన ప్రభుత్వాల స్థాపనలో ముఖ్యమైన మేధావులయొక్క ఆలోచనాపరుల ప్రధాన ఆలోచనలు ఏమిటి?

## SECTION – III

గమనిక: 1. అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

2. ప్రతి ప్రశ్నకు అంతర్గత ఎంపిక కలదు. ఏదైనా ఒక దానిని ఎంపిక చేసుకోగలరు.

3. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు. **4 x 4 = 16**

10. ఎ) మానవతావాద ఆలోచనల యొక్క ముఖ్య లక్షణాలు ఏమిటి?

లేదా

బి) బైబిల్ ముద్రణ వల్ల కలిగిన మార్పు దేవుడు మరియు చర్చి గురించిన ఆలోచనలను ఎలా ప్రభావితం చేసింది?

11. ఎ) 1793 నుండి 1794 వరకు ఉన్న కాలాన్ని టెర్రర్ పాలనగా సూచిస్తారు. రోబెస్పియర్ తీవ్రమైన నియంత్రణ మరియు శిక్ష విధానాన్ని అనుసరించాడు. రిపబ్లిక్ ప్రభువులకు మరియు మతాధికారులకు శత్రువులుగా భావించిన వారందరూ, రాజకీయ పార్టీల సభ్యులు, అతని పద్ధతులతో ఏకీభవించని తన స్వంత పార్టీ సభ్యులు కూడా – అరెస్టు చేయబడి, జైలులో పెట్టారు మరియు విప్లవాత్మక న్యాయస్థానం ద్వారా విచారణ చేయబడ్డారు. కోర్టు వారిని దోషులుగా నిర్ధారించినట్లయితే, వారు గిలెటిన్‌చేయబడ్డారు.

రోబెస్పియర్ అనుసరించిన విధానంపై వ్యాఖ్యానించండి.

లేదా

బి) 1830 లలో ఐరోపా ఆర్థికంగా తీవ్ర గడ్డు పరిస్థితులను ఎదుర్కొంది. పంతొమ్మిదవ శతాబ్దం మొదటి అర్థభాగంలో ఐరోపా అంతటా జనాభాలో అపారమైన పెరుగుదల కనిపించింది. చాలా దేశాల్లో ఉపాధి కంటే ఉద్యోగాలను కోరుకునే వారు ఎక్కువగా ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి జనాభా అధికంగా ఉన్న మురికివాడలలో నివసించడానికి నగరాలకు వలస వచ్చారు. పట్టణాలలోని చిన్న ఉత్పత్తిదారులు తరచుగా ఇంగ్లండ్ నుండి చౌకైన యంత్రంతో తయారు చేయబడిన వస్తువుల దిగుమతుల నుండి గట్టి పోటీని ఎదుర్కొంటారు, ఇక్కడ పారిశ్రామికీకరణ ఖండం కంటే అభివృద్ధి చెందింది.

పై పేరాను చదివి వ్యాఖ్యానించండి.

12. ఎ) క్రింది చిత్రాన్ని పరిశీలించి ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి.

1791 నాటి ఫ్రెంచి రాజ్యాంగం ప్రకారం పరిపాలనా వ్యవస్థ




i) క్రియాశీల పౌరులుగా ఎవరు పరిగణించబడ్డారు?

ii) చట్టాలు అమలు చేయు బాధ్యత ఎవరిది?

iii) ఓటు హక్కు లేని పౌరులను ఏమని పిలుస్తారు?

iv) జాతీయ అసెంబ్లీలో ఎంత మంది సభ్యులు ఉన్నారు?

లేదా

బి) కింది ఫ్లో చార్ట్‌ని గమనించి, మీ సమాధానాలు ఇవ్వండి.




ఫ్రెంచి సమాజంలోని ఎస్టేటులు

మూడవ ఎస్టేటులో కొంత మంది ధనికులు,
కొంతమంది పేదలుగా ఉన్నారని గమనించండి.

i) పై పట్టిక దేనిని సూచిస్తుంది?

ii) ఆనాటి ఫ్రెంచ్ సమాజంలో లో ఎన్ని ఎస్టేట్లు ఉన్నాయి? వాటి పేర్లు ఏమిటి?

iii) మెజారిటీ ప్రజలు ఏ ఎస్టేట్‌కు చెందిన వారు?

iv) ఏ ఎస్టేట్‌కు ప్రత్యేకమినహాయింపు హక్కు ఉంది?

13. ఇచ్చిన ప్రపంచ పటంలో క్రింది దేశాలు మరియు ప్రదేశాలను గుర్తించండి.

ఎ) i) గ్రీస్ ii) ఇటలీ iii) పోర్చుగల్ iv) ఆస్ట్రియా

లేదా

బి) i) కేప్ ఆఫ్ గుడ్ హోప్ ii) ఫిలిప్పీన్స్ iii) కాలికట్ iv) వెనుజులా

30 T (B)

# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2021 - 22

## సాంఘికశాస్త్రం - పేపర్ - 2

(తెలుగు మాధ్యమం)

## పార్టు - బి

తరగతి : 9 ] (గరిష్ఠమార్కులు : 10) [ సమయం : 30 ని॥లు

| విద్యా ప్రమాణం | $AS_1$ 16M | | | | | $AS_2$ 4 M | $AS_3$ 6 M | | $AS_4$ 4 M | | | $AS_5$ 6 M | | $AS_6$ 4 M | | | మొత్తం 40 | గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్యలు | 1 | 2 | 5 | 10 | 14-29 | 11 | 6 | 12 | 4 | 7 | 30-31 | 8 | 13 | 3 | 9 | 32-33 | 33 | |
| కేటాయించిన మార్కులు | | | | | | | | | | | | | | | | | | |
| మొత్తం | | | | | | | | | | | | | | | | | | |

విద్యార్థి పేరు : ........................................................ క్రమ సంఖ్య : .............

విద్యార్థులకు సూచనలు :

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.
2. (పార్ట్-బి) కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్న పత్రం నందే రాసి (పార్ట్-ఎ) సమాధాన పత్రమునకు జతచేసి ఇవ్వవలెను.

**SECTION-IV**

గమనిక: 1. అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

2. ప్రతి ప్రశ్నకు 1 మార్కు. $20 \times ½ = 10$

14. 1871 యొక్క ప్రాముఖ్యత [ ]

ఎ) ఫ్రాన్స్ రిపబ్లిక్ అయింది బి) యుఎస్ఎ రిపబ్లిక్ అయింది

సి) నెపోలియన్ తనను తాను ఫ్రాన్స్ చక్రవర్తిగా ప్రకటించుకున్నాడు డి) పైవన్నీ

15. మిలన్ నగరం ఏ దేశంలో ఉంది [ ]

ఎ) జర్మనీ బి) ఇటలీ సి) నార్వే డి) గ్రీస్

16. టెలిస్కోప్ కనిపెట్టింది ఎవరు? [ ]

ఎ) న్యూటన్ బి) కోపర్నికస్ సి) గెలీలియో డి) హార్వే

[ Turn Over

17. "ది సివిలైజేషన్ ఆఫ్ ది రినైసాన్స్ ఇన్ ఇటలీ" రచించిన వారు ఎవరు? [ ]

ఎ) జాకబ్ బుఖార్ట్ బి) థామస్ మోర్ సి) డాంటే డి) ఎరాస్మస్

18. ఇటలీలోని 16వ శతాబ్దంలో ఇటాలియన్ కళాకారులు ఏ రకమైన శాస్త్రీయ విషయాలను ఉపయోగించారు? [ ]

ఎ) అనాటమీ బి) జ్యామితి సి) ఫిజిక్స్ డి) పైవన్నీ

19. సుదీర్ఘ పార్లమెంటు వ్యవధికాలం? [ ]

ఎ) 1620-40 AD బి) 1630-50 AD సి) 1640- 60 AD డి) 1688-1690

20. " సామాజిక ఒప్పందం" (Social contract) గ్రంథం వ్రాసినవారు? [ ]

ఎ) రోబెస్పియర్ బి) నెపోలియన్ సి) రూసో డి) మాజిని

21. ఏకత్వం అనే ఆలోచన దేనికి సంబంధించినది? [ ]

ఎ) జాతీయవాదం బి) ఉదారవాదం సి) బ్యూరోక్రసీ డి) నిరంకుశత్వం

22. జాతీయదేశాలను ఎవరు డిమాండ్ చేశారు? [ ]

ఎ) ఇటాలియన్లు బి) జర్మన్లు సి) ఫ్రాన్స్ డి) పై వారందరు

23. రోమా -> రోమ్ :: మిలానో-> ……… [ ]

ఎ) శాన్ మారినో బి) పావియా సి) మిలన్ డి) రవెన్నా

24. ఫ్రాన్స్‌లో మహిళలు ఓటు హక్కును ఎప్పుడు పొందారు? [ ]

ఎ) 1946 బి) 1987 సి) 1967 డి) 1962

25. 1848 విప్లవం సమయంలో ఫ్రాన్స్‌ను ఎవరు పాలించారు? [ ]

ఎ) నెపోలియన్ బి) లూయిస్ ఫిలిప్ సి) రోబోస్పియర్ డి) జాకోబిన్స్

26. జాకోబిన్ రాజ్యాంగము ఏ దేశమునకు సంబంధించినది? [ ]

ఎ) రష్యా బి) జర్మనీ సి) ఇంగ్లండ్ డి) ఫ్రాన్స్

27. 1791 రాజ్యాంగం రాజకీయ హక్కులను వీరికి మాత్రమే ఇచ్చింది. [ ]

ఎ) పేదవారికి బి) మధ్యతరగతి సి) తక్కువమందికి డి) ధనవంతులకు

[ Contd... 3rd

28. ప్రజాస్వామ్యాన్ని స్థాపించడానికి మరొకదేశం పై యుద్ధం చేయాల్సిన వచ్చిన దేశం. [ ]

ఎ) యుకె బి) ఇంగ్లండ్ సి) యుఎస్ఎ డి) ఫ్రాన్స్

29. "ప్రైజ్ ఆఫ్ ఫాలీ" పుస్తక రచయిత? [ ]

ఎ) ఎరాస్మస్ బి) డాంటెల్లో సి) గారీబాల్డి డి) మాక్యవెల్లి

30. భారత ఉపరాష్ట్రపతి ఎవరు? [ ]

ఎ) తివారి బి) ఓమే బిర్లా
సి) యోగి ఆదిత్య నాథ్ డి) వెంకయ్య నాయుడు

31. మనం రాజ్యాంగ దినోత్సవాన్ని ఎప్పుడు జరుపుకుంటాము? [ ]

ఎ) జనవరి 26 బి) ఆగస్టు 15 సి) నవంబర్ 26 డి) డిసెంబర్ 26

32. ఏ కాలనీలు "ప్రాతినిధ్యము లేనిదే పన్ను లేదు "అనే నినాదాన్ని లేవనెత్తాయి? [ ]

ఎ) USA బి) ఫ్రెంచ్ సి) జర్మనీ డి) స్పైవన్నీ

33. మన భారతదేశం ప్రాథమిక రాజ్యాంగ లక్షణాలను ఏ దేశము నుండి స్వీకరించింది? [ ]

ఎ) ఫ్రెంచ్ బి) జపాన్ సి) నేపాల్ డి) ఆస్ట్రేలియా